


# నవభూమి

## జిల్లా అనుబంధం

27 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# దక్షిణ కాశీలో శివపార్వతుల కళ్యాణం

- అమ్మ నాగనారాయణి ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణం
- గ్రామపంచాయతీ ,రెవిన్యూ పోలీస్ శాఖల సహకారంతో భద్రత ఏర్పాట్లు
- భక్తులకు మహా అన్నదాన ప్రసాదం



**అశ్వాపురం ఫిబ్రవరి 26 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని చింతీర్యాల గ్రామం లో పవిత్ర గోదావరి నది ఒడ్డున గల దక్షిణ కాశీ క్షేత్రంలో స్వయంభూ కాశీ విశ్వేశ్వరుడు, ఆంజనేయ స్వామి వారు ఒక్కే పాణ మఠం వెలసి ఉన్న పురాతన దేవాలయం ను నిత్య అభిషేకం, దూప దీప నైవేద్యాలు స్వయం సిద్ధం అమ్మా నాగ నారాయణి చే నిర్వహిస్తున్న పవిత్ర పుణ్య క్షేత్రం ఫిబ్రవరి 26 బుధవారం మహాశివరాత్రి పర్వదినాన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా పవిత్ర గోదావరి నది ఒడ్డున దక్షిణ కాశీ గా పిలవబడుతున్న అశ్వాపురం మండలం చింతీర్యాల గ్రామంలో అమ్మా నాగ నారాయణి సమక్షంలో ఘనంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. దక్షిణ కాశీ విశ్వేశ్వర శ్రీరామ భక్త ఆంజనేయ స్వయంభు త్రయోదశి జ్యోతిర్లింగ క్షేత్రాలలో మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమాలు అమ్మనాగ నారాయణిచే శివపార్వతుల కళ్యాణ మహోత్సవం ఉదయం 4:05 గం ఏక ప్రాణ మఠంపై వెలిసియున్న కాశీవిశ్వేశ్వర స్వామి శ్రీ రామభక్త ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పంచామృతాభిషేకం ఉదయం 6:30 గం శివపార్వతుల పవిత్ర గోదావరి నదిలో మంగళస్నానముఉదయం 8:10 గం నిమిషములకు ముత్తైదువులతో గౌరి పూజ



ఉదయం 10:08 గం నిమిషములకు అభిజిత్ లగ్నంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కళ్యాణం లింగోద్భవ సమయములో పంచామృతభిషేకం, మహాహారతి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని శివపార్వతుల కళ్యాణ మహోత్సవమును కన్నులారా వీక్షించి, పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించి దక్షిణ కాశీ అమ్మ అన్నపూర్ణేశ్వరీ సన్నిధిలో అమ్మ నాగనారాయణ సమక్షంలో 2000 మంది భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం కాశీ అన్నపూర్నేశ్వరి సన్నిధిలో భక్తులకు మహ అన్నదాన ప్రసాదం నిర్వహించారు. భక్తులు మణుగూరు అశ్వాపురం మండలాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు భక్తుల శివపార్వతుల కళ్యాణం తిలకించారు. అదేవిధంగా అశ్వాపురం రెవిన్యూ సిబ్బంది పంచాయతీ సిబ్బంది అశ్వాపురం పోలీస్ సిబ్బంది భక్తులను పవిత్ర గోదావరి లోనికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు భక్తులు దర్శనార్థం తోపులాటలు లేకుండా శాంతియుతంగా ఏర్పాటు చేశారు. అశ్వాపురం మండల కేంద్రంలోని మహాశివరాత్రి సందర్భంగా అశ్వాపురంలో శ్రీ భవాని శంకర స్వామి వారి దేవస్థానంలో శ్రీశ్రీ గోవిందమాంబ సామెత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు ఆశీస్సులు తీసుకున్నారు. అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు ఆశీస్సులు తీసుకున్న పినపాక నియోజకవర్గం



శాసనసభ్యులు వెంకటేశ్వర్లు, అశ్వాపురం మండలం మిట్టగూడెం గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా శ్రీ శ్రీ గోవింద మాంబ సామెత శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ నాగనారాయణి, అమ్మ సేవా సంఘం కమిటీ భక్తులు, వివిధ రాజకీయ నాయకులు, వైద్య సిబ్బంది, అమ్మ సేవా సమితి రామదండు, వెంకటేశ్వర స్వామి సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు, మణుగూరు అశ్వాపురం మండల ప్రజలు, అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరిగంటి బిక్షమయ్య అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఐటీడీఏ పిఓ రాహుల్

**భద్రాచలం పిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐటిడిఏ ప్రాంగణంలోని శివాలయంలోని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ దంపతులు దర్శించుకున్నారు. బుధవారం నాడు శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ విశ్వేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చిన ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దంపతులకు ఆలయ అర్చక స్వాములు పిఓ దంపతుల చేత పాలాభిషేకాలు చేయించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం పిఓ మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ జయ దుర్గ సహిత పంచముఖ



విశ్వేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం పూజారులు నీలకంఠ శర్మ, రవి పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎన్నికల పోలింగ్ లో అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తన ఓటు హక్కును వినియోగించుకొని విజయవంతం చెయ్యాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం శ్రీ రామచంద్ర డిగ్రీ కళాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయులు అందరూ ప్రశాంతమైన వాతావరణం లో తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు తమ ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గురువారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ జిల్లాలో 23 పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఏడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి రూటుకి ఒక సెక్టార్ అధికారి, ఒకటు రూట్ ఆఫీసర్ను నియమించడం జరిగిందని తెలిపారు. పిఓలు, ఏపీవోలకు పోలింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఓటర్లుఎమ్మెల్సీ ఎన్నికల్లో



ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ఉండవు. బ్యాలెట్ పేపర్ మాత్రమే ఉంటుంది. బ్యాలెట్ పేపర్ పై పోటీ చేస్తున్న అభ్యర్థి పేరు, ఫొటో ఉంటాయి. ప్రాధాన్య క్రమంలో ఓటరుకు నచ్చిన అభ్యర్థి పేరు ఎదురుగా ఉన్న గడి లో 1 నెంబరు వేయాలి. ఎన్నికల అధికారులు ఇచ్చిన వాయిలెట్ పెన్నుతో మాత్రమే వేయాలి అని కలెక్టర్ సూచించారు. ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన ఏదేని గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు వారి యొక్క క్రమ సంఖ్య వివరాలు తెలిసే విధంగా పోలింగ్ కేంద్ర వద్ద ఓటర్ రికగ్నైజేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ఎలక్షన్ సూపర్డెంట్ దారా ప్రసాద్, ఆర్డీవో మధు తదితరులు ఉన్నారు


కోటిలింగాలకు పోటెత్తిన జనం 3

ఘనంగా మహా శివరాత్రి వేడుకలు 2

## బనిగండ్లపాడులో 2 రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 27:** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను బుధవారం ఎస్సై వెంకటేష్,ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి,వైస్ చైర్మన్ పెద్దమళ్ళ మోహన్ రావు,మాజీ సొసైటీ చైర్మన్ యన్నం సత్య నారాయణరెడ్డి,గ్రామ పెద్దలు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల వలన మానసిక ఉల్లాసం,స్నేహ భావం, నాయకత్వపు లక్షణాలు పెంపొందు తాయని అన్నారు. ఈ పోటీలో 35 టీములు వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులుబొగ్గుల రామచంద్ర రెడ్డి, ఎదురు కృష్ణా రెడ్డి,బాణాలశ్రీనివాసరావు, శాగం లక్ష్మి కుమార్ రెడ్డి,బొగ్గుల చిన్న శ్రీనివాస రెడ్డి,పెద్ద మళ్ళ రాంబాబు, తాళ్లూరు నాగరాజు,తల్లపరెడ్డి రామిరెడ్డి, పెద్దమళ్ళ శ్రీనివాసరావు,నాగభూషణ్ రెడ్డి, పీఈటీలు గూడూరు సత్యనారా యణ రెడ్డి, రమేష్ బాబు,తల్లపురెడ్డి గోపి,క్రీడాకారులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**టేకులపల్లి ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిథి:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) అత్యవసర సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ మార్చి 1 న ఎస్సీ వర్గీకరణ కోసం ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు జిల్లా, మండల, గ్రామ గ్రామాన వారికి ఎమ్మార్పీఎస్ ఘనంగా నివాళులు అర్పించాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వాళ్ళ త్యాగాల వల్ల వచ్చినందున ఎస్సీ వర్గీకరణ వాళ్లకి అంకితం. మాదిగ జాతి వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరిస్తూనే ఉంటుందని అన్నారు. లక్ష డబ్బులు, వేల గొంతుల కార్యక్రమం రద్దు కాలేదని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని, మార్చి 10 తర్వాత ఎప్పుడైనా జరగవచ్చునని, ఇంకా డప్పులు కొనుగోలు ఆపవద్దని ఆయన అన్నారు. మహాజన నేత మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, ఎస్సీ వర్గీకరణ పంపకాలలో లొసుగులను ముఖ్యమంత్రి, ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మన్ అక్బర్ కి విన్నవించారని, ఎస్సీలలో ఏ వర్గం కూడా అసంతృప్తిగా ఉండకుండా, న్యాయబద్ధంగా సూత్రప్రాయంగా తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు. ఈనెల 24న హైదరాబాదులో మంద కృష్ణ మాదిగను ఎమ్మార్పీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్లగట్ల ఎంకన్న మాదిగ బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు.

# ఘనంగా మహా శివరాత్రి వేడుకలు





**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 26:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. హర హర మహాదేవా.. శంభో శంకర అంటూ శైవ క్షేత్రాలు శివనామ స్మరణతో మారు మ్రోగిన్నాయి. స్వస్తిశ్రీ చాంద్రమానేనా శ్రీ క్రోధి నామ సంవత్సర మా ఘ మాస బహుళ చతుర్దశి బుధవారం మండలంలో మహా శివరాత్రి పండుగను అ త్యంత వైభవంగా ఘనంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. భక్తులు తెల్లవారు జాము నే నిద్రలేచి తలంటు స్నానాలు ఆచరించి ఇండ్లను శుభ్రపరచుకొని మండల కేంద్రం లోని సాయి నగర్ లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి శివాలయానికి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని శంభో శంకర హర హర మ హాదేవా అంటూ శివాలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వేద పండితులు మేడూరి కిరణ్ కుమార్..కిషోర్ కుమార్ శివుడు జీవిత గాథను భక్తులకు వివరించారు. అదేవిధంగా మండల పరిధిలోని బురద రాఘవపుర గ్రామంలోని పురాతన శివాలయములో కూడా చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు శివనామ స్మరణ మధ్య గోత్రనామాలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. తూతక్కలింగన్నపేట,నాచారం,గార్ల ఒడ్డు,హిమాం నగర్,ఏనుకూరు తదితర గ్రామాలలో ఉన్న దేవాలయాలలో కూడా మహాశివరాత్రి పురస్కరించుకొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎన్నో ఏళ్ల తరువాత రాతిబావి నీళ్లతో అభిషేకం అందుకున్న శివయ్య

- కాకతీయుల నాటి దేవాలయానికి పునర్ వైభవం తీసుకొస్తా..
- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతా..
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**దమ్మపేట ఫిబ్రవరి 26 నవభూమి:** దమ్మపేట మండలం గురవాయిగూడెం సమీపంలో దుర్గమ్మ గట్టు పై మహాశివరాత్రి ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కుటుంబ సమేతంగా అతి పురాతన శ్రీ శంకరగిరి దుర్గేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయుల కాలంలో కాకతీయ వంశంలో చివరి మహారాజు ప్రతాపరుద్రుడు ఆలయానికి సూదుర ప్రాంతంలో రాతిబావిని నిర్మించి ఆ బావిలోని నీళ్లతో స్వామివారికి అభిషేకం చేసేవారు కాలక్రమేణా ఆదరణ కోల్పోయిన ఈ చారిత్రక దేవాలయం శిథిలావస్థకు చేరింది ఈ మహాశివరాత్రి సందర్భంగా పూర్వ వైభవం తీసుకొచ్చిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సతీసమేతంగా అత్యంత శ్రమపడి రాతిబావి నీళ్లతో శివయ్య కు అభిషేకం చేయండంతో హర్షాతిరేకాలు వెల్లి విరిసాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ కాకతీయుల నాటి ఈ దేవాలయానికి పూర్వవైభవం తీసుకొస్తానని సకల సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## అడవి ప్రాంతం అంతటా తునికాకు సేకరణకు చర్యలు చేపట్టాలి

- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా డిమాండ్



**గుండాల ఫిబ్రవరి 26 నవభూమి:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ, ఆధ్వర్యంలో గుండాల మండల రేంజర్ నరసింహ రావు కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తెల్లం రాజు అధ్యక్షతన వాయించగా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న, మండల కార్యదర్శి కొమరం శాంత్తయ్య లు మాట్లాడుతూ రాష్ట్రంలోనే అటవీ ప్రాంతాల అంతట తునికాకు సేకరణకు చర్యలు వెంటనే ప్రభుత్వం చేపట్టాలని, ముఖ్యంగా తునికాకు యూనిట్లను వేలంపాటలు నిర్వహించి గాని, ప్రభుత్వమే నిర్వహించడం ద్వారా గాని తునికాకు సీజన్ ప్రారంభించాలని, ముఖ్యంగా మోడం నరికించే పనులు విస్తృతంగా చేపట్టాలని తద్వారా ఆదివాసీలకు ఇతర పేదలకు ఉపాధి కల్పించాలని, 50 ఆకుల కట్టకు ఐదు రూపాయలు ధర నిర్ణయించాలని, గత బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని, కల్లాల్లో మంచినీరు, వైద్య సౌకర్యం కల్పించాలని, కళ్ళల్లో జరిగే పనులకు గతం మీద 25 శాతం అదనంగా రేట్లు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి ఉపాధికి బీడీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, దానికి అనుబంధంగా నిలువ గోదాములు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కోడూరి జగన్, పూనెం మంగయ్య, మోకాళ్ళ ఆజాద్, మోకాళ్ళ పాపారావు, సనప కిషీందర్రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు

**దమ్మపేట ఫిబ్రవరి 26 నవభూమి:** దమ్మపేట మండలం వడ్లగూడెం శ్రీస్వయంభూ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ్ బాబు,





# కోటిలింగాలకు పోటెత్తిన జనం

■ పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్





**కారేపల్లి,నవభూమి,ఫిబ్రవరి26 :** కారేపల్లి మండలం కోటిలింగాలలో మహాశివరాత్రిని పురష్కరించుకోని బుధవారం ప్రారంభమైన జాతరకు జనం పొట్టెవత్తారు. ఉదయం నుండే జనం ఆలయానికి చేరుకోని దర్శనంకు క్యూ కట్టారు. ఆదివాసీల పర్యవేక్షణలో ఆనాధిగా కోటిలింగాల జాతర సాగుతుంది. ఆలయ చైర్మన్ అలెం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతరకు ఏర్పాట్లు చేశారు. ఈ జాతరకు ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, గార్ల, బయ్యారం, టేకులపల్లి మండలాలకు చెందిన వారు అధిక ప్రాధాన్యత ఇస్తారు. భక్తులు మైలలు తీర్చుకోవటానికి, పుణ్యస్నానాలు ఆచరించటానికి పెద్దసంఖ్యలో వచ్చారు. భక్తులు తెల్లావారుజాము నుండే ట్రాక్టర్లు, ఆటోల్లో కోటిలింగాల చేరుకోని ఆలయ సమీపంలో చెట్ల నీడన ప్రత్యేక గుడారాలు వేసుకోని వంటావార్పు చేసుకున్నారు. కోటి లింగాల గర్భగుడి, 108 శివలింగాల సముహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదలు వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటిలింగాల ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుడి పాదాలాకృతికి కాకతీయుల కాలం నుండి విశేష పూజలు జరుగుతున్నాయి. భూమి నుంచి వచ్చే భూగంగాజలం కోసం భక్తులు పోటీలు పడ్డారు. ఆలయంలో పూజలు చేసిన వైరా ఎమ్మెల్యే కోటిలింగాల జాతరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ హాజరైనారు. ఇల్లందు మార్గంలో ఎమ్మెల్యేఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ అలెంవెంకటేశ్వర్లు స్వాగతం ఫలికారు. పూజ అనంతరం జాతరను కలియ తిరిగారు. భక్తులతో ఆలయ విశేషాలను అడిగితెలుసుకున్నారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ఎన్.రాజారాం ఆధ్వర్యంలో పోలీసులు బంద్ బస్తు నిర్వహించి ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.దేవదాయశాఖ ఆధ్వర్యంలో గేటుకారేపల్లి శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే హాజరై పూజలు చేశారు. ఈకార్యక్రమాలలో ఈవో కే.వేణుగోపాలాచార్యులు, పర్సా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, నాయకులు పగడాల మంజుల, బానోత్ రాంమ్మూర్తి, ఇమ్మడి తిరుపతిరావు మేదరి వీరప్రతాఫ్, గుగులోత్ భీముడు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను, దారావత్ వినోద్, అజ్మీర ఈరు, ఎండీ.యాకూబ్‌అలీ, హేమలత, తోటకూరి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడ్ అందజేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



**గుండాల ఫిబ్రవరి 25 నవభూమి:** గుండాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ డ్రైవ్ లో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండాల ను సందర్శించడం జరిగింది. ఈ సందర్బంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మునిగంటి కృష్ణయ్య విద్యార్థినీ విద్యార్థులకు రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలనే విషయాలను వివరిస్తూ, ముఖ్యమైన సూచనలు అందచేయడం జరిగింది. ఈ సందర్బంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను మరియు పెన్నులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బాలరాజు, కళాశాల మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.

# ఎంపీ వద్దిరాజు ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి:**–మహా శివరాత్రి సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి ఖమ్మం కాల్వొడ్డున ఉన్న గుంటు మల్లేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు

# చక్రపాణి ఆశయ సాధనకు కృషి

■ సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయ కమలాకర్

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 26:** తన తుది శ్వాస వరకు ఎర్రజెండా పక్షాన ప్రజా సమస్యలపై పోరాడిన కామ్రేడ్ చక్రపాణి ఆశయ సాధనకు కృషి చేస్తామని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలంలోని దారేడు గ్రామంలో మాజీ సర్పంచ్, సిపిఐ నేత సొంటి చక్రపాణి ఆరవ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. తొలుత స్మారక స్థూపానికి సిపిఐ శ్రేణులు, నాయకులు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ...ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ బలోపేతంలో చేసిన సేవలను కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ నేతగా తనకు ప్రజల నుంచి దక్కిన సర్పంచ్ పదవిని ఎంతో నిబద్ధతతో గ్రామ అభివృద్ధి కోసం సద్వినియోగం చేశారన్నారు. బూర్జువా పార్టీలకు పదవులు అలంకారమని, కానీ కమ్యూనిస్టు నేతలకు బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సంగయ్య, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బత్తిని సీతారాములు, మండల సిపిఐ



నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు, మాలోత్ శంకర్, సొంటి అశ్వద్ధామ, శాఖా కార్యదర్శి నూర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తహసిల్దార్: ఓట్లు 59

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 26:** నేడు జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాటు చేసిన ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని తాసిల్దార్ మన్నె ఉషా శారద ఎస్సై వెంకటేష్ తో కలిసి బుధవారం పరిశీలించారు.పోలింగ్ కేంద్రంలోని వసతులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.మండలంలో మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 59 ఉన్నాయని తాసిల్దార్ తెలిపారు.ఈ ఎన్నికలు ఖమ్మం-నల్లగొండ-వరంగల్ జిల్లాల పరిధిలోకి వస్తాయి.ఈ ఎన్నికల్లో మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.యుటిఎఫ్ అభ్యర్థిగా నర్సిరెడ్డి రెండోసారిపోటీలో ఉండగా,పిఆర్ టియు అభ్యర్థిగా శ్రీపాల్ రెడ్డి,బిజెపిబలపరుస్తు న్న పులి సర్వోత్తమ రెడ్డి మరి కొంతమంది స్వతంత్ర అభ్యర్థులు రంగంలో ఉన్నారు. మండలంలో కేవలం59ఓట్లు ఉండటంతో పోటీలోఉన్నఅభ్యర్థులు ప్రచారానికి అంత గా ప్రాముఖ్యత చూపలేదు.స్థానికంగా ఉన్న యూనియన్ నాయకులే ప్రచారం నిర్వహించారు.ఈఎన్నికలలో ఓటుహక్కు ఉండాలంటే 2018 నుండి 2024 అక్టోబర్ 31లోపు జిల్లాపరిషత్ పాఠశాలలలో మూడు




సంవత్సరాలు పనిచేసిన ఉపాధ్యాయులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుందని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు.

# మోతెగడ్డ వీరభద్రుడికి రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలు అందజేసిన

### తానా మాజీ అధ్యక్షుడు తాళ్లూరి జయశేఖర్ దంపతులు



**బూర్గంపాడు ఫిబ్రవరి 26 నవభూమి:** బూర్గంపాడు మండలం మోతెగడ్డ వీరభద్రుడికి తాళ్లూరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య కుమారుడు, ప్రవాస భారతీయులు తాళ్లూరి జయశేఖర్-నీలిమ దంపతులు రూ.20 లక్షల విలువైన బంగారు కిరీటాలను అందజేశారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారికి కిరీటాలను అందించారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ధాతలను శాలువాలతో సత్కరించారు. అనంతరం తాళ్లూరి జయశేఖర్ మాట్లాడుతూ... శివరాత్రి సందర్భంగా వీరభద్రుడికి స్వర్ణ కిరీటాలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆలయ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశామని వివరించారు. భవిష్యత్తులో పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయడానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్టు డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ ఛైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, చిగురుమళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వాపురం పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన తాసిల్దార్ స్వర్ణ. ఎస్సై తిరుపతిరావు



**అశ్వాపురం ఫిబ్రవరి 26 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాల లో తెలంగాణలోని ఏడు ఉమ్మడి జిల్లాలో గురువారం జరిగే గ్రాడ్యుయేట్, టీచర్ కోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగాఅశ్వాపురం మండల కేంద్రంలోని జెడ్పిఎస్ఎస్ పాఠశాల 79 వ పోలింగ్ కేంద్రాన్ని బుధవారం అశ్వాపురం తహసిల్దార్ స్వర్ణ, ఎస్సై తిరుపతిరావు ఏర్పాట్లను పరిశీలించారు

# పాత్రికేయులు దిలీప్ కుమార్ కు మాతృ వియోగం



**జూలూరుపాడు, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)** మండలానికి చెందిన పాత్రికేయులు, ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు నల్లగట్ల దిలీప్ కుమార్ మాతృమూర్తి సత్యా దేవి (71) బుధ వారం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈమె గుండెపుడి గ్రామానికి పెద్దలు కాళ్ళూరి వెంకటేశ్వరరావు కు స్వయాన చెల్లెలు. ఆమె మృతి పట్ల అనేక మంది దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. వారి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు,ప్రజలు,పాత్రికేయులు సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేద్దాం

### ■ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నేతలు గుమ్మడి నర్సయ్య, నాయిని రాజు

**గుండాల ఫిబ్రవరి 26 నవభూమి:** సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా )గుండాల, ఆళ్లపల్లి మండలాల ముఖ్య కార్యకర్తల నిర్మాణ జనరల్ బాడీ గుండాల మండలంలోని పోతిరెడ్డిగూడెంలో కొమరం శాంతయ్య అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ జనరల్ బాడీలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, నాయిని రాజు పాల్గొని మాట్లాడుతూ భారతదేశం చైనా తరహా అర్ధవలస, అర్ధ భూస్వామ్య, పెట్టుబడిదారీ స్వభావము నుండి అభివృద్ధి చెందుతున్న పెట్టుబడిదారీ దేశంగా మారిందని ఈ మారిన పరిస్థితి కనుగుణంగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ( ప్రజాపంథా) పార్టీ తన కార్యక్రమం, పంథా, నిబంధనావళిని మార్చుకొని ముందుకు వెళు తుందని అన్నారు. భారతదేశంలో ఉన్న కమ్యూనిస్టు విప్లవ పార్టీలు మారిన పరిస్థితులను అధ్యయనం చేసి సరైన పందాను ఎంచుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని అన్నారు. దేశంలో ధనవంతులు రోజురోజుకు మరింత ధనవంతులుగా రూపాంతరం చెందుతున్నారని , పేదలు మరింత పేదలుగా మారుతున్న పాలకులు మాత్రం ధనవంతులను మరింత ధనవంతులుగా చేసే నిర్ణయాలు తీసుకుంటున్నారని అన్నారు. దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక లక్షల మంది విధుల పాలవుతున్న పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేలాది ఎకరాల భూములను పారిశ్రామికవేత్తలకు అప్పగించడానికి కార్పొరేట్ కంపెనీలను ఆహ్వానిస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పాలన సంవత్సరం గడిచిపోయిన ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, రైతు భరోసా, రేషన్ కార్డులు వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల పెన్షన్లు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇల్లు తదితర అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని వారు దుయ్యబట్టారు. దోపిడి వర్గాల ప్రయోజనాల కోసం హైదరాబాదులో మార్కెట్లను విస్తరింప చేయడానికి సులభతర వాణిజ్య విధానాన్ని అమలు చేస్తు, ప్రవేటు వ్యాపార విద్య ,వైద్య ,ఐటీ , సర్వీస్ ,సేవా రంగాల సంస్థలను పర్యాటక కేంద్రాలుగా విస్తరింప చేస్తున్నారని, ప్రభుత్వ రంగ సంస్థల ను ఆదాని లాంటి దళారీ నిరంకుశ పెట్టుబడి దారుల సంస్థలకు అప్పగిస్తున్నారన్నారు. కార్పొరేట్ల వ్యాపార సంస్థల కోసం పర్యాటక రంగాల అభివృద్ధి కోసం అక్రమ కట్టడాల పేరుతో మూసి సుందరీకరణ పేరుతో పర్యావరణ పరిరక్షణ పేరుతో దశాబ్దాలుగా జీవిస్తున్న పేద ,మధ్యతరగతి ప్రజల నివాసాలను కూల్చి వారి భూములను దురాక్రమణ చేస్తూ లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ పర్యాటక కేంద్రాలు చేయాలని మూసినదిని అభివృద్ధి పేరుతో కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బ్రాహ్మణీయ హిందూత్వ రాజ్యం ఏర్పాటు లక్ష్యంతో ప్రజలపై ,ప్రజాస్వామిక వ్యవస్థలపై దాడులు కొనసాగిస్తూ, అనేక తప్పుడు కేసులు బనాయిస్తూ నిర్బంధిస్తుందని వారన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో జమిలి ఎన్నికలను జరపాలని ప్రజాస్వామికంగా ఒకే దేశం- ఒకే ఎన్నిక బిల్లును తీసుకొస్తుందని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా వ్యతిరేకించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ జిల్లా , డివిజన్ ,మండల నాయకులు ఈసం శంకర్, మాచర్ల సత్యం, బుర్ర వెంకన్న, అజ్మీర బిచ్చ, వాంకుడోత్ అజయ్, గొగ్గెల వెంకటేశ్వర్లు, బొర్రా వెంకన్న, ఈసం సమ్మయ్య, తెల్లం రాజు, ఈసం చంద్రయ్య, పూనెం లక్ష్మయ్య, కల్తి పాపయ్య, సనప కుమార్, మోకాళ్ళ ఆజాద్, కోడూరి జగన్, పూనెం మంగయ్య, ఏడుల్ల రామనాథం, పూకే శ్రావణ్, దుగ్గి రాంబాబు, ఈసం లక్ష్మీనారాయణ, ధారావత్ వాగ్య, ధరావత్ మోహన్, పాలకుర్తి శేఖర్, ధారావత్ ఆల్యా, తదితరులు పాల్గొన్నారు.





# సంక్రాంతికి వస్తున్నాం

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఎంటర్టైన్మెంట్ మీ జీ తెలుగులో

### ■ సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రారంభం

**ఖమ్మం, 26 ఫిబ్రవరి ( నవభూమి ):** వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్టతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో! విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది. ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుంది. జీ తెలుగు ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది. అంతేకాదు, ఆసక్తికరమైన మలుపులతోసాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ




తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించ బోతోంది. సాధారణ మధ్యతరగతికి చెందిన లక్ష్మి, శ్రీనివాస్ ల ప్రేమకథ ఆధారంగా ఈ సీరియల్ తెరకెక్కుతోంది. ఈ అందమైన కుటుంబ ప్రయాణం గురించి మరింత తెలుసుకోవాలంటే మార్చి 3 సోమవారం నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే లక్ష్మీ నివాసం సీరియల్ మిస్కాకుండా చూసేయండి.

# కారుణ్య అనాథాశ్రమంలో అల్పాహార వితరణ



భద్రాచలం ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి: మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గోపారపు శ్రీనివాస రావు శ్రీమతి పద్మ రేణుక దంపతులు గోపారపు శ్రీనివాస రావు మాతృమూర్తి శ్రీమతి సుజాత జ్ఞాపకార్థం కారుణ్య అనాథ ఆశ్రమం లోని విద్యార్థినీ విద్యార్థులకు బుధవారం ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ దంపతులు, కొల్లా ప్రసాద్ శ్రీమతి స్వాతి దంపతులు శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం 28వ తారీకు అన్నదానం ఏర్పాటు చేస్తారని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ జంగాల సత్యనారాయణ శ్రీమతి పద్మ నీలిమ దంపతులు శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి ఆలయం నకు రూ.37,500విలువ గల ఏసీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ల శ్రీనివాస్, పద్మ వెంకట్, పద్మ సంతోష్, శ్రీమతి రేపాక రూపవతి, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, బండారు కృష్ణయ్య, ఇల్లందుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి సందర్భంగా పాల్వంచలో పలు దేవాలయాల పూజల్లో పాల్గొన్న

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని పలు శివాలయాల్లో జరిగిన పూజల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు. పాత పాల్వంచ చింతలచెరువు కట్టపై వున్న ఆత్మలింగేశ్వరస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు చేశారు. బొల్లోరుగూడెం లోని శ్రీలలితకామేశ్వర స్వామి దేవాలయంలో, దమ్మపేట రోడ్ శ్రీనివాస కాలనీ గుట్ట వద్ద గల శివాలయంలో, అయ్యప్పస్వామి దేవాలయం ప్రాంగణంలోని శివాలయంలో జరిగిన పూజల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమ్మగుడి మాజీ డైరెక్టర్ ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, సందు ప్రభాకర్, మిరియాల కమలాకర్, శివలెంక అశ్విని కుమార్, శనగా రామచందర్, నాగభూషణం, అజిత్ కుమార్, మస్నా శ్రీనివాస్, కేశబోయిన కోటేశ్వరరావు, ముడిక శ్రీనివాసరావు, చెరుకు అశోక్, మహీపతి వెంకన్న, రవి, తదితరులు పాల్గొన్నారు.









# వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం

## ■ మహా అన్నదాన కార్యక్రమం





బూర్గంపాడు ఫిబ్రవరి 26 నవభూమి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయములో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ గోవింద మాంబా సమేత పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఉదయం మొదలు స్వామివారికి అభిషేకం చేయడానికి గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా, చుట్టుపక్కల గ్రామాల నుండి స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. సామూహిక అభిషేకాల అనంతరం అశేష భక్త జనుల నడుమ స్వామివారికి మధ్యాహ్నం 11:25 గంటలకు అభిజిత్ లగ్నంలో కనసాని కోటేశ్వరా చారి- కావేరి, బొల్లు సాంబ- దుర్గ భవాని, కొక్కొండ సత్యనారాయణ- లలిత, మహదేవ చిన్న హేమంత్ చిన్నమ్మ దంపతులచే వేద పండితులు స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపించారు. మండలంలోని భక్తుల సహాయ సహకారాలతో, విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్త కనసాని కృష్ణమాచార్యులు-విజయలక్ష్మి దంపతులు శ్రీ గోవింద మాంబా సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తి శ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవము వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు అందరికి ఉండాలని, అందరికీ స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కైపు రోసి రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కం సుబ్రహ్మణ్యం, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, కాకర్ల ప్రతాప్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, వనం వీరభద్రా చారి, కందుకూరి శ్రీనివాసాచారి, లక్కోజు వెంకటేశ్వర్లు, అక్కెర భాస్కరాచారి, లాయర్ రామచంద్రయ్య, డాక్టర్ కదార్ల కృష్ణ, బెజ్జంకి కనకాచారి, గోకవరపు లక్ష్మీనారాయణ, కనసాని మాధవాచార్యులు, కొడపాక సత్యనారాయణ, పోతోజు కొండయ్య, మహిసాక్షి వీర బ్రహ్మాచారి, గ్రామ విశ్వబ్రాహ్మలు, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణోత్సవం

## ■ రుద్రాభిషేకాలకు కిక్కిరిసిన భక్తులు





టేకులపల్లి ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని టేకులపల్లిలోని శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో రుద్రాభిషేకాలు, వీరబ్రహ్మేంద్రస్వామి వారి కల్యాణోత్సవం, శివ పార్వతుల కళ్యాణోత్సవం వైభవోపేతంగా కొనసాగింది. టేకులపల్లి గ్రామంతో సహా మండలంలోని ఇతర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో దేవాలయం భక్తులతో నిండిపోయింది. దాంతో ఆలయంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుజామున 4:30 నిమిషాలకు మంగళ తోరణాలు కట్టడంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శివలింగానికి రుద్రాభిషేకాలు ఉదయం ఐదు గంటల నుంచి నిరంతరాయంగా 10 గంటల వరకు కొనసాగాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి రుద్రాభిషేకాల కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. అదేవిధంగా భక్తులు తామే స్వయంగా నీళ్ళు, పాలు, పెరుగు, నెయ్యి, తేనే, కొబ్బరి నీళ్లతో శివలింగానికి అభిషేకాలు నిర్వహించి భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. మండల వ్యాపితంగా మహిళా భక్తులు భారీగా దేవాలయానికి చేరుకొని రుద్రాభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కొనసాగింది. ఆలయ అర్చకులు మంతోజు పవన్ కుమార్ ఆచార్యులు తన సహ అర్చకులతో కలిసి వేద మంత్రోచ్చారణల నడుమ రుద్రాభిషేకాలు, బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవాలు సాంప్రదాయ పద్ధతుల్లో కొనసాగించారు. సాయంత్రం 6 గంటలకు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి 9: 30 నిమిషాలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా కొనసాగింది. లింగోద్భవాన్ని తిలకించిన భక్తులు పులకించి పోయారు.

# ఖమ్మం కరుణగిరి యాత్ర మహోత్సవాలు ప్రారంభం

## ■ నేటి నుంచి మార్చి 2వ తేది వరకు



జూలురుపాడు,ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)- రాష్ట్రంలోనే ప్రసిద్ధి గాంచిన కతోలిక పుణ్య క్షేత్రం ఖమ్మం లోని కరుణగిరి.దీనిని విశ్రాంత బిషప్ మైపన్ పాల్ నిర్మించారు.ఉత్సవాలు ప్రతి ఏటా ఫిబ్రవరి 27 వ తేది నుంచి మార్చి 2వ తేది వరకు జరుగుతాయి. వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రార్ధనల లో పాల్గొంటారు. ఈ సంవత్సరం వేడుకలు ఒక ప్రత్యేకత కలిగి ఉన్నాయి.ఖమ్మం కేథలిక్ బిషప్ గా రెండున్నర దశాబ్దాల కాలం పరిపాలించిన మైపన్ పాల్ తర్వాత నూతన బిషప్ గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో తొలి సారి నిర్వహిస్తున్న ఉత్సవాలను ప్రత్యేక రీతిలో నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నారు.అతిథులకు స్వాగత ఏర్పాట్లు,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వసతి ఏర్పాట్లు చేస్తున్నారు.నాలుగు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభ వేడుకలను ఖమ్మం కతోలిక పీఠాధిపతులు రెవరెండ్ డాక్టర్ సగిలి ప్రకాష్ పతాక ఆవిష్కరణ కార్యక్రమం తో ప్రారంభిస్తారు.మార్చి ఒకటవ తేదీన విశ్రాంత బిషప్ మైపన్ పాల్ అతిథిగా కార్యక్రమం నిర్వహిస్తారు. మార్చి రెండవ తేదిన జరిగే పండుగ మహోత్సవ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ విచ్చేసి బిషప్ సగిలి ప్రకాష్ తో కలసి సంయుక్తంగా ఆధ్యాత్మిక కార్య క్రమాల లో పాల్గొంటారు. ప్రతి రోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలను ముత్తంగి పుణ్యక్షేత్రానికి చెందిన గురువు ఫాదర్ బెన్ని తో పాటు వివిధ విచారణ గురువులు నిర్వహిస్తారు. ప్రతి రోజు రాత్రి సాంస్కృతిక ఈ కార్య క్రమాలు జరుగుతాయి.ఆదివారం ఉదయం 11 గంటలకు పండుగ బలి పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ ఆశీస్సులు పొందాలని కరుణగిరి పుణ్య క్షేత్ర నిర్వాహకులు కోరుతున్నారు

# మండలంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు, శివ కళ్యాణాలు





**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 26 :** మండలపరిధిలో ఉన్న అన్ని గ్రామాల లోని శివాలయాల్లో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని బుధవారం ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకములు, శివకళ్యాణములు ఆలయకమిటీసభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు మార్తి వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు రుద్రాభిషేకములు నిర్వహించారు.రాత్రికి ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు శివకళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదములు అందించారు.అదేవిధంగా గ్రామంలోని సదాశివుని గుట్టపై గల శివాలయంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన ఎర్రు పాలెంసొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు మహాఅన్నదానం నిర్వహించారు.మహిళలు కోలాట కార్యక్రమం నిర్వ హించారు.వెంకటాపురం గ్రామంలోని శివాలయంలో బొగ్గుల గోవర్ధన రెడ్డి, వెన్నపూస కృష్ణారెడ్డి,గ్రామస్తుల ఆధ్వర్యం లో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, శివ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బనిగళ్ళపాడు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ బాధ్యులు యన్నం పిచ్చిరెడ్డి, మోహన్ రావు,దాత వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఉదయంనుండి పూజలు నిర్వహించి మహాఅన్నదానం,శివ కళ్యాణం నిర్వహించారు.రెండు రాష్ట్రాల స్థాయిలో కబడ్డీ పోటీలు ఏర్పాటు చేశారు.ఎర్రుపాలెంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ఉదయం నుండే ప్రత్యేకపూజలు నిర్వహించి అన్న దానం నిర్వహించారు.అదే విధంగా మీనవోలుసమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి ఆలయంలో అర్చకులు చీమకుర్తి సుబ్బాచారి ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు,శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి దివ్య కళ్యాణం,మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా ఉన్న అన్ని శివాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, నవభూమి ప్రతినిధి-** మెదక్- -నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల 15 జిల్లాలలో మొత్తం 773 పోలింగ్ స్టేషన్లు, కరీంనగర్లో 103కంట్రోల్ రూమ్ నుండి నిరంతర పర్యవేక్షణ ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి 15 జిల్లాల బ్యాలెట్ బాక్స్ లో స్వీకరణకు సర్వం సిద్ధం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మెదక్- -నిజామాబాద్-కరీంనగర్-ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గాల ఈనెల 27న జరగనున్న పోలింగ్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తయినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ అధికారులకు సిబ్బందికి, అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ పై రూట్ ఆఫీసర్లతో చర్చించారు. బ్యాలెట్ బాక్సుల లాకింగ్ సిస్టం, సీలింగ్ పై మరోసారి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. పోలింగ్ మెటీరియల్ సరిచూసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది

# చదువు మన తొలి రాతలను మార్చుతుంది

- ఎంఈఓ ప్రభు దయాల్
- ఘనంగా మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం






**కొత్తగూడెం ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం మండల విద్యాశాఖాధికారి డా: యం. ప్రభు దయాల్ ,సింగరేణి కాలరీస్ కొత్త గూడెం ఏరియా వర్క్ షాప్ ఇంజనీర్ ఉపేందర్ బాబు మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు సంస్కారం,నైతిక విలువలు కూడా నేర్పించాలని అన్నారు. చదువును వ్యాపార దృష్టితో చూడకూడదని, సత్ సమాజం నిర్మాణం కోసం భావి భారత పౌరులను తీర్చిదిద్దే సేవ దృక్పథం తో పని చేయాలని కోరారు. పకృతి సహజమైన వాతావరణంలో, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. అమ్మ ఔన్నత్యాన్ని, నాన త్యాగాన్ని చాటుతూ చిన్నారులు ప్రదర్శన, వైద్యం నారాయణో హరి అంటూ డాక్టర్ల సేవ, సెల్ ఫోన్ ల వల్ల కుటుంబ సభ్యుల మధ్య దూరాలు ఎలా పెరుగుతున్నాయో తెలుపుతూ చేసి దృశ్య రూపం, రంజాన్ మాసం విశిష్టత తెలుపుతూ చిన్నారులు చేసిన ప్రదర్శన దేశం కోసం జీవిద్దాం అంటే చిన్నారులు ప్రదర్శించిన దేశ భక్తి గీతం. తల్లి తండ్రులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య ,12 వార్డు మాజీ కౌన్సిలర్ కే. విజయలక్ష్మి, కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్, అబ్దుల్ సమద్ ప్రధాన ఉపాధ్యాయులురాలు పర్వీన్ సుల్తానా, టిచర్లు, లక్ష్మీ ప్రసన్న, శీరీషా, నీలా, సల్మా, సరస్వతీ, లతీఫా, ఖాజా నుసరత్. తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయుల ఆనవాలు పాపకొల్లు శివాలయం

- కనుల పండుగగా శివరాత్రి ఉత్సవాలు




**జూలురుపాడు, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)-** మండల పరిధిలోని పాపకొల్లు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉంది. సుమారు వెయ్యి సంవత్సరాల చారిత్రాత్మక నేపథ్యం ఉంది.దానికి కారణం కాకతీయుల రాజ్య పాలకుల చేత స్వయంగా నిర్మించ బడిన శివాలయం ఉంది.బేతాళ పాడు వద్ద గల గుట్టల పై సోమయ్య లొద్ది గా పిలువబడే శివాలయం సైతం వారి నిర్మాణమే.పాపకొల్లు లో ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం గా ప్రశస్తి. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినం రోజున శివ పార్వతుల కల్యాణం కన్నుల పండుగగా జరుగతుంది. బుధవారం రాత్రి జరిగే కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై దైవ ఆశీస్సులు పొందుతారు. కార్య క్రమానికి సంబందించి ఆలయ కమిటీ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. రంగురంగుల విద్యుత్ దీప కాంతులతో సుందరంగా తీర్చిదిద్దారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. తెల్లవారు జాము నుంచి భక్తులు దైవ దర్శనానికి క్యూ కట్టారు.వైద్య శాఖ ఆధ్వర్యంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా





పోలీస్ శాఖ పటిష్ట భద్రత చర్యలు గైకొన్నారు.మండల కేంద్రం తో పాటు కాకర్ల,నర్సాపురం,గుండెపుడి, వినోబా నగర్,బేతాళ పాడు,కరివారి గూడెం, కొమ్ముగుడెం, సూరారం గ్రామాలలో భక్తులు మహా శివరాత్రి పండుగ ను భక్తి శ్రద్ధలతో కొనియాడుతున్నారు

# సాయిరాం తండాలో ఇల్లు దగ్ధం

# పండుగ పూట విషాదం





**జూలురుపాడు, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని సాయిరాం తండా గ్రామంలో అగ్ని ప్రమాదం సంభవించి ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన సంఘటన జరిగింది. వివరాల లోకి వెళితే గ్రామానికి చెందిన గుగులోత్ వీరు అనే వ్యక్తి భార్య ఇద్దరు పిల్లలతో కలసి పూరి గుడిసెలో జీవిస్తున్నాడు.బుధవారం మహా శివరాత్రి పండుగ పూట అతని కుటుంబంలో విషాదం అలుముకుంది.వీరు అతని భార్య సాల్కి ఉదయమే పొలం పనుల కు వెళ్ళారు. ఉదయం పది గంటల సమయంలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లో నుంచి పొగలు వస్తుండడంతో గమనించిన గ్రామస్థులు వీరుకు కబురు పంపారు. అదే సమయంలో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు.వారు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయినా అగ్ని ప్రమాదంలో ఇల్లు పూర్తిగా కాలిపోయింది.ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.పూర్తిగా కాలి బూడిద అయిన ఇంటి చూసి కుటుంబమంతా గుండెలు బాదుకుని కన్నీటి పర్యంతమయ్యారు. ఆరుగాలం కష్టించి సంపాదించిన ఆరుతులాల బంగారం,90 వేల నగదు,పిల్లలు శ్రీను,పార్వతి ల చదువులకు సంబంధించిన సర్టిఫికెట్లు,భూమి కాగితాలు,ఒక క్వింటా బియ్యం,70 కేజీల కందులు,ఇంటి సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని వీరు గద్గద స్వరంతో తెలిపాడు. సర్వం కోల్పోయిన తన కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేత గిరిబాబు





**జూలూరుపాడు, ఫిబ్రవరి 26 (నవభూమి ప్రతినిధి)** భారత రాష్ట్ర సమితి (బి ఆర్ ఎస్) పార్టీ భద్రాద్రి జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజక వర్గ ముఖ్య నాయకులు లకావత్ గిరిబాబు బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. మండల పరిధిలోని మాచినేనిపేట తండా గ్రామ పంచాయతికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,సొసైటీ డైరెక్టర్ లకావత్ హేమ్లా ఇటీవల అనారోగ్యం కారణంగా చికిత్స పొంది స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి వాకాబు చేశారు.ధైర్యంగా వుండాలని పార్టీ అండగా ఉంటుందన్నారు.అదే సందర్భంలో సాయిరాం తండా గ్రామానికి చెందిన పార్టీ కార్యకర్త గుగులోతు వీరు గృహం అగ్ని ప్రమాదంలో కాలిపోయిందని సమాచారం అందుకున్న గిరిబాబు పార్టీ నేత యెల్లంకి సత్య నారాయణతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ పరంగా బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమాలలో సొసైటీ డైరెక్టర్లు చాపలమడుగు రామ్మూర్తి,రెడ్డిబోయిన రాము,మద్దిబోయిన రాజ్‌కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

### ప్రత్యేక పూజలు పాల్గొన్న నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 26, (నవభూమి ప్రతినిధి) :** మహా శివరాత్రి పర్వదనాన్ని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి గ్రామంలోని పాత శివాలయం లో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు లు హాజరై పరమ శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నియోజక వర్గం లోని వివిధ డివిజన్లలోని శివాలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ విద్యార్థులకు పలకలు, బలపాలు, భోజనం

### ■ ఆదివాసి విద్యార్థులతో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు









**పాల్వంచ ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** మండల పరిధి లోని మారుముల గిరిజన గ్రామమైన సీతారాంపురం లో చదువుతున్న ఆదివాసీ విద్యార్థులతో పాల్వంచ పట్టణానికి చెందిన స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఆనందంగా గడిపారు. అంతే కాకుండా వారిలో మేము కూడ బాగా చదువుకోవాలనే కోరికను కలిగించారు. దీంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే పాల్వంచ మండలం దంతేలబోర ఎస్సీ కాలనీ పంచాయతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు పర్యటించి, అక్కడ ఓ పాఠశాలలో చదువుతున్న ఆదివాసీ పేద పిల్లలకు స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు కలిసి వారి తో ఆనందంగా గడిపారు. రోజు మొత్తం కూడ ఆయా విద్యార్థులకు కేటాయించి, వారితో అటా,పాటల తో గడిపారు. అంతే కాకుండా ఆయా విద్యార్థుల కు పలకలు, బలపాలు, బిస్కెట్ ప్యాకెట్లు ను ఫౌండేషన్ సభ్యురాలు ఎం ఉమా కుమారి పంపిణి చేశారు. ఆ తరువాత ఆమె స్వయంగా అక్కడే వంట చేసి, విద్యార్థుల కు దగ్గరుండి వడ్డించి, తినిపించారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ముచ్చటించిన వారి మంచి, చేడులను అడిగి తెలుసుకున్నారు. దంతేలబోర నుండి సుమారు రెండు కిలోమీటర్ల దూరం అడివిలో కనీసం సరైన రహదారి సౌకర్యం కూడా లేని ఆ గ్రామానికి చాలా ఓపికతో అడవి దారి గుండా నడిచి వెళ్లి, గిరిజనుల జీవన విధానాన్ని చూసి చలించి పోయిన స్త్రీ ఫౌండేషన్ సభ్యులు వీలు కలిగినప్పుడల్లా మళ్లీ, మళ్లీ స్త్రీ శక్తి ఫౌండేషన్ ద్వారా సీతారాంపురం గ్రామస్తులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి ఫౌండేషన్ సభ్యులు ప్రియ, అనిత, పావని, అమృత్, సుష్మ, ప్రసన్న, నర్మథ పాల్గొనగా వారికి సహాయకులుగా నిమ్మల రాంబాబు, వి నాగప్రసన్న కుమారి, డి గోపి, పి నాగరాజు, రాజేశ్వరరావు తదితరులు వ్యవహరించారు.

## పెద్దన్న గుడిలో వైభవంగా మహాశివరాత్రి వేడుకలు







**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి) బుధవారం ఆవరణంలో నూతనంగా నిర్మాణం చేయబడిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో మహాశివరాత్రి నీ పురస్కరించుకొని దివ్య కళ్యాణ మహోత్సవం ఆలయ వక్షోత్సవములు మంగళవారం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి ప్రారంభించారు. రెండవ రోజు మహాశివరాత్రి ని పురస్కరించుకొని ఉదయం గణపతి పూజ శ్రీ స్వామివారికి అభిషేకము, అష్టోత్తర పూజ, మహాన్యాస పారాయణం, అనంతరం జరిగిన హోమం మృత్యుంజయ హోమంలో ఏడుగురు( 7) దంపతులు రూ.1 516 చెల్లించిపాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ఖమ్మం కు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివ సంతోష్ శర్మ ఆధ్వర్యంలో రుత్వికులచే దేవస్థాన అర్చకులునిర్వహించారు. రాత్రి 7 గంటలకు శ్రీ స్వామివారి అమ్మవారి ఉత్సవముత్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకొని వచ్చి రాత్రి గంటల 11: 30 నిమిషాలకు స్వామి వారి కళ్యాణం రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలం లో అభిషేకం నిర్వహించనున్నారు. శ్రీ స్వామివారి కల్యాణ పీటలపై కూర్చునే దంపతులు రూ.1120 చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా గురువారం 27 న గణపతి పూజ కర్మణ పుణ్యా హ వచనం 10:00 గంటలకు పూల మంత్ర హోమములు, జయాధి హోమం, మహా పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగము రాత్రి 8 గంటలకు విఘ్నేశ్వర పూజ త్రిశూల స్థానము లు దంపతి తాంబూలం తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించనున్నామని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు



# తీర్థాల జాతరలో పోటెత్తిన భక్తజన సందోహం

- శివనామ స్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు
- అర్ధరాత్రి నుంచే పుణ్యస్నానాలు
- భక్తుల రద్దీతో రాకపోకలకు అంతరాయం
- ఏరులై పారిన మద్యం
- ఆగని చికెన్ విక్రయాలు
- తాగునీటి కోసం తప్పని తిప్పలు
- పార్కింగ్ సమస్యతో వాహనదారుల ఇక్కట్లు
- తొలి రోజు 2 లక్షల మందికి పైగా భక్తులు వచ్చారని అంచనా

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 26:** మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల గ్రామంలో గల శ్రీ గంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మంగళవారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన కూడలి జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయానికి ఎటు చూసినా రెండు కిలోమీటర్ల మేర భక్తజన సందోహంతో కిటకిటలాడింది. మంగళవారం అర్ధరాత్రి ఖమ్మం రూరల్ తహసిల్దార్ పిల్లి రాంప్రసాద్ సంగమేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి అభిషేకం చేసి జాతర వేడుకలను అధికారికంగా ప్రారంభించారు. బుధవారం ఉదయం సుదూర ప్రాంతాల నుంచి మునుపెన్నడూ లేని విధంగా ఈసారి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 10 గంటల వరకు మందకొడిగా సాగిన భక్తుల తాకిడి ఆ తర్వాత ఉధృతం కావడంతో రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో భక్తులు దాదాపు గంటకు పైగా రాకపోకలకు అంతరాయం కలగడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ హెచ్ ఓ ముష్కరాజ్ ట్రాఫిక్ సిబ్బంది సహకారంతో సత్వర చర్యలు చేపట్టి ట్రాఫిక్ నియంత్రించడంతో భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఎంతో భక్తి భావంతో తరలివచ్చిన భక్తులు తీర్థాల త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి శ్రీ గంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామిని దర్శించుకొని దీవెనలు అందుకున్నారు. పలువురు కుటుంబ సభ్యులు తమ పితృదేవతలకు పిండ ప్రధాన సమర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని స్వామి వారిని వేడుకున్నారు. పలువురు భక్తులు ఒకరోజు ముందే ఆలయ ప్రాంగణంలో జాగారం చేసి తన భక్తి ప్రపోతులను చాటుకున్నారు.

**సంగమేశ్వరుని దర్శించుకున్న వీఐపీలు**

సంగమేశ్వర స్వామిని పలువురు వీఐపీలు దర్శించుకున్నారు. ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, గిడ్డంగుల సంస్థ రాష్ట్ర చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా జడ్జి రాజగోపాల్, ఆర్డీవో నరసింహారావు, మేయర్ పూనకొల్లు నీరజ, జిల్లా కాంగ్రెస్ నాయకులు బాలస్వామి లక్ష్మీనారాయణ, కోట్ల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాత మధు, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, బండి జగదీష్, మద్ది కిషోర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బోడ వెంకన్న, లింగరాజు, కిరణ్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మాజీ ఎంపీపీ బెల్లం ఉమా, ఏదిలాపురం సొసైటీ చైర్మన్ గెలుపుల లక్ష్మణ్ నాయక్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఏరులై పారిన మద్యం**

పేరుకే కిరాణా షాపులు. ఆ షాపుల్లో ప్రధానంగా విక్రయించిన సరుకులు మాత్రం మద్యం సేసాలేనని పలువురు భక్తులు వాపోయారు. జాతరకు కొద్దిరోజుల ముందు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆర్డీవో నరసింహారావు మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధించాలని ఆదేశించినప్పటికీ ఎక్సైజ్ అధికారులు వాటిని నియంత్రించడంలో పూర్తిగా విఫలమయ్యారు.

**చికెన్ తినొద్దంటే ఎట్లా?**

బర్డ్ ఫ్లూ, కొక్కెర రోగం వంటి కారణాలతో జాతరలో చికెన్ విక్రయాలు జరుపవద్దని అధికారులు చెప్పినప్పటికీ... అటు చికెన్ విక్రయదారులు గాని, ఇటు భక్తులు గాని అవేవీ లెక్కచేయకుండా అధికారుల మాటలను బేకాతర్ చేశారు. జాతర అంటేనే...ముక్క.. చుక్క తప్పనిసరని, అవి లేకుండా ఇక్కడ జాతరకు అర్థమే ఉండదని పేర్కొనడం గమనార్హం.

**తాగునీటి కోసం తిప్పలు**

ఆలయానికి సుదూర ప్రాంతంలో టెంట్లు వేసుకున్న భక్తులు తాగునీటి కోసం పడరాని పాట్లు పడ్డారు. దాదాపు కిలోమీటర్ కు పైగా కాలినడకతో వెళ్లి నెత్తిపై వాటర్ క్యాన్లు ఎత్తుకొని తిరిగి తమ గుడారాల వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. భక్తుల సౌకర్యం స్థానిక రైతులు కొందరు దయార్థ హృదయంతో వ్యవసాయ పంపులు వేసినప్పటికీ... ఆ పంపుల వద్దకు వెళ్లి భక్తులు నీళ్లు తెచ్చుకునేందుకు నాన్న అవస్థలు పడ్డారు.

**చెట్లే శ్రీరామరక్ష**

మహాశివరాత్రి సందర్భంగా స్వామివారికి మొక్కులు చెల్లించుకునేందుకు ఎంతో భక్తి భావంతో తరలివచ్చిన భక్త జనానికి తాటి, వేప చెట్లు, మామిడి, పామాయిల్ తోటలే దిక్కయ్యాయి. తోటల్లో కొందరు కొంత రుసుము చెల్లించి తమ పుణ్య కార్యాలను విజయవంతంగా నిర్వహించుకోగలిగారు. ఆస్థానత లేని వారంతా చెట్టుకొకరు పుట్టకొకరుగా దూరంగా ఉన్న చెట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది.

**పార్కింగ్ సమస్య**

పోలీస్, ట్రాఫిక్ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేసినప్పటికీ భక్తుల రద్దీ కారణంగా వాహన రాకపోకలు ముందుకు సాగకపోవడంతో ట్రాఫిక్ అంతరాయం నెలకొంది. అధికారుల చొరవతో సమస్యను పరిష్కరించారు.

**జోరుగా వ్యాపారాలు**

ఈ ఏడాది ఎన్నడూ లేని విధంగా భక్తుల సంఖ్య పెరగడంతో వ్యాపారాలు కూడా జోరుగా సాగాయి. ఈ వ్యాపారిని అడిగినా ఏడాది ఆశిక్ జనకంగా ఉందని చెప్పడం గమనార్హం.

**పిల్లలతో భిక్షాటన**

ముక్కుపచ్చలారని పిల్లల ఒంటిపై సిల్వర్ రంగు పూసి భక్తులు రద్దీగా ఉన్న ప్రాంతాల్లో నిలుచోబెట్టి బిక్షాటన చేయించడం పలువురిని విస్మయపరిచింది. ఈ విషయంపై అధికారులు చర్యలు చేపట్టకపోవడం విచారకరమని పలువురు భక్తులు వాపోయారు.









